


**న్యూస్-9®**
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 95 | వెల : 4 | ఆదివారం 05 ఏప్రిల్ 2026 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**
**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**
**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**
**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**● సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు ● కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



## గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,ఏప్రిల్ 04 :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని,
మిగతా2లో...

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**● పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది.
మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై,ఏప్రిల్ 04 :**మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన మిగతా2లో...

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.
మిగతా2లో...

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**


2లో

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**
**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతు న్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తు న్నారని సీపీ తెలిపారు.
మిగతా2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్వాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటాం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటామని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

## - ఫీజుల నియంత్రణ బిల్లుపై..

## ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్,ఏప్రిల్ 04 ల:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేం దుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి నప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియమాకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దగ్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దగ్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపౌ ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దగ్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**వరంగల్,ఏప్రిల్ 04 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు-66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు‘ అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# అతి వేగం ప్రాణం తీసింది

= ఖని లో ఘోర రోడ్డు ప్రమాదం
= సింగరేణి ఉద్యోగి మృతి
= ముగ్గురికి తీవ్ర గాయాలు



**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్ 4, న్యూస్ 9 :** గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక రాజేష్ థియేటర్ సమీపంలో అతి వేగంగా వచ్చిన కారు అదుపు తప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఢీకొట్టిన ప్రభావంతో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాద సమయంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు లోపలే ఇరుక్కుపోయారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రెస్క్యూ చర్యలు చేపట్టారు.
ఈ ప్రమాదంలో శ్రీధర్ అనే సింగరేణి ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, వారిని పోలీసులు సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- అందుతున్న సేవలపై నేరుగా ప్రజలకే ఫోన్

**(న్యూస్9)శ్రీకాకుళం, ఏప్రిల్ 04:** ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా అందాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శనివారం పాతపట్నం పర్యటనలో భాగంగా ఆయన పాతపట్నం సచివాలయం-1ను ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలోకి ప్రవేశించిన వెంటనే సిబ్బంది హాజరు పట్టీని స్వాధీనం చేసుకున్న కలెక్టర్, ఉద్యోగుల హాజరును స్వయంగా పరిశీలించారు. కొందరు సిబ్బంది ఫీల్డ్ డ్యూటీలో ఉన్నట్లు తెలుసుకున్న ఆయన, వారి కదలికలను ధ్రువీకరించేందుకు మూమెంట్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సచివాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ వినూత్నంగా స్పందించారు. ఇటీవల పి జి ఆర్ ఎస్ ద్వారా పరిష్కరించబడిన రెండు దరఖాస్తులను యాదృచ్ఛికంగా ఎంచుకుని, నేరుగా ఆ దరఖాస్తుదారులకు ఫోన్ చేశారు. వారికి అందిన సేవల నాణ్యత, సిబ్బంది స్పందనపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తమ సమస్యలు సకాలంలో పరిష్కారమయ్యాయని, సచివాలయ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలపడంతో కలెక్టర్ సిబ్బందిని అభినందించారు.సచివాలయం పనితీరుపై సానుకూలత వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రజల సమస్యల పట్ల ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రతి దరఖాస్తును బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేసిన

జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి



**బ్రహ్మంగారిమఠం (న్యూస్ 9)ఏప్రిల్ 4**రాజధాని అమరావతి బిల్లును పార్లమెంట్ ఆమోదించడంతో ... ఈరోజు బెంగుళూరులోని తన నివాసంలో కొవ్వొత్తులు వెలిగించి హర్ష వ్యక్తం చేస్తున్న కడప జిల్లా తెదేపా పార్టీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి. చిత్రంలో కానాల సతీమణి మాధవిరెడ్డి తదితరులు కూడా ఉన్నారు.

# ఫీజుల కోసం విద్యార్థులను తల్లిదండ్రులను వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్

= సిబిఎస్ఈ అనుమతులు లేకున్నా హంగులు ఆర్భాటాలతో ప్రచారం నిర్వహిస్తున్న సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్ 4, న్యూస్ 9 :** ఈ నెల 8వ తేదీ నుండి వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల వసూలుకై హాల్ టికెట్లు ముద్రించి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటువంటి కార్పొరేట్ స్కూల్ పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం విద్యాశాఖ అధికారి కి విద్యార్థి యువజన సంఘాలు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరిమల్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, డివైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పిడుగు సిద్దార్థ మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతంలో ఈ ఇక్కడి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ కూడా తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేయాలనే ఒకే ఒక లక్ష్యంతో నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ నుండి 9వ తరగతి వరకు హాల్ టికెట్లు ముద్రించి సంవత్సరం ఫీజు మొత్తము పూర్తిగా కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని తద్వారా పరీక్షలకు అనుమతి ఇస్తామనడం దుర్మార్గమైన చర్య అన్నారు. సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య స్కూల్ పాఠశాలకు ప్రీ ప్రైమరీ అనుమతులు లేకున్నా ఇప్పటివరకు యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై అంతర్యమేమిటో సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా 2026-27 విద్యా సంవత్సరానికి గాను సీబీఎస్ఈ అనుమతులు లేకున్నా హంగులు ఆర్భాటాల ప్రచారాలు నిర్వహిస్తూ పారిశ్రామిక ప్రాంత ప్రజలను శ్రీ చైతన్య స్కూల్ సప్తగిరి కాలనీ యాజమాన్యం తప్పుదోవ పట్టిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో ఒకే రాష్ట్రం ఒకే యూనిఫామ్ అనే నిబంధనలను తీసుకువస్తుందని దానికి అనుగుణంగా పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో కూడా ఒకే రకమైన యూనిఫామును విద్యార్థులకు అందించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల సలహాలు సూచనల మేరకే ఫీజులు నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వా నిబంధనల ప్రకారం ఒకటి నుండి ఆరవ తరగతి వరకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ద్వారానే పిల్లలకు పాఠాలు చెప్పాలని నిబంధనలకు విరుద్ధంగా ఏ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ వారి సొంత బుక్కులను ముద్రించి అమ్మితే ఆ స్కూల్స్ యొక్క గుర్తింపులను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేయడంతో పాటు ఓపెనింగ్ పర్మిషన్స్ తో స్కూల్స్ ను ప్రారంభించే వారి పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలి : బిఎంఎస్ నేత యాదగిరి సత్తయ్య



**పెద్దపల్లి/గోదావరిఖని, ఏప్రిల్ 4, న్యూస్ 9 :** రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు, బొగ్గు బకాయిలు తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. 2ఏ గనిపై జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో నిర్వహించిన మాదిరిగా నెలకు రెండు సార్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న మెడికల్ బోర్డు నిర్వహణపై కార్మికులలో అశాంతి నిరాశ నిస్పృహలతో ఉన్నారని గతంలో నిర్వహించిన మాదిరిగా నిర్వహించి మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయిన కార్మికుల వారసులకు పరిశ్రమ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి వెంటనే ఉద్యోగ నియమాక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలముగా మెడికల్ బోర్డు కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న కార్మికులందరికీ వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి న్యాయం చేయాలన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.51,149 వేల కోట్లు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ. 51,149వేల కోట్ల చెల్లించుటకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో లక్ష్మయ్య, మహేష్, రవీందర్ , సాంబయ్య, కోటయ్య, రాజేశం, శ్రీకాంత్, నాగేంద్రప్రసాద్, రవీందర్, నాగేష్, మల్లేశం, అజయ్ కుమార్, శ్రీనివాస్, అజయ్ కుమార్, లక్ష్మణ్, సమ్మయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ కేటాయించిన భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నిధి మీనా




**,బ్రహ్మంగారి మఠం (న్యూస్9) ఏప్రిల్ 4** మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లె, చెంచయ్య గారి పల్లె, పలుగురోళ్లపల్లె ప్రాంతాలకు చెందిన రైతులకు గతంలో భూపట్టాను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పట్టాలను పంపిణీ చేయడంతో ఆ స్థలంలో సోలార్ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటుకు ఇప్పటి ప్రభుత్వం కేటాయించిందని అయితే రైతులు పంటను పెట్టుకొని సాగు చేస్తున్నడంతో కొంతమందికి రైతులకు నష్టపరిహారం చెల్లించారని మరో కొంతమందికి నష్టపరిహారం చెల్లించలేదని అధికారుల దృష్టికి వస్తున్నాడంతో సోలా ర్ విద్యుత్ ఉపకేంద్రాన్ని పరిశీలన కోసం ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్, డాక్టర్ నిధి మీనా బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కలిసి సోలార్ కేటాయించిన భూములను పరిశీలన చేశారు సర్వే నెంబర్ 1938 2 00ఎకరాలు మూడు గ్రామాల పాపిరెడ్డి పల్లె, చెంచయ్య గారి పల్లె పలుగురోళ్లపల్లె గ్రామాలకు సంబంధించిన భూములను ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలన చేసి అధికారులతో చర్చించారు రైతులకు జరిగిన నష్టపరిహారం పైన ఆరా తీశారు అయితే కొంతమందికి నష్టపరిహారం చెల్లించాలని మరో కొంతమందికి చెల్లించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పరిశీలన చేసి భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో, తాహశీల్దార్ కార్తీక్, సోలార్ సంబంధించిన అధికారి, శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల ఇన్చార్జి సర్వేయర్ స్వాతి వారి సిబ్బంది, వీఆర్వో, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు

# బాదం పాలు బాధితులకు మెరుగైన వైద్యం అందించండి

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**(న్యూస్9),శ్రీకాకుళం, ఏప్రిల్ 4:** శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురం గ్రామంలో బాదం పాలు తాగి పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందించారు. సింగుపురం చినకొండమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా విక్రయించిన బాదం పాలు తాగి సుమారు 80 మంది అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న మంత్రి, వెంటనే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్లో మాట్లాడారు.ప్రస్తుతం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అందుతున్న వైద్యం గురించి మంత్రి ఆరా తీశారు. బాధితులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టరును ఆదేశించారు. బాదం పాలలో కల్తీ జరిగిందా అనే కోణంలో పూర్తి విచారణ జరిపి, ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధితుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అప్రెంటిస్‌షిప్‌నకు ఆర్టీసీ దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ :** ఆర్టీసీ సంస్థ కొత్త కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయత్నంలో భాగంగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిం చింది. ఇటీవలి కాలంలో చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం సంపాదించడం చాలా కష్టంగా మారింది. అందుబాటులో ఉన్న ఉద్యోగాలకు అవసరమైన నిర్దిష్ట నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ఉద్యోగం సంపాదించడం పెద్ద సవాలుగా మారిన ఈ సమయంలో ఆర్టీసీ సంస్థ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిస్ పథకం ద్వారా అప్రెంటిస్‌షిప్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది.

మూడేళ్ల శిక్షణ కార్యక్రమం : ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు వెంటనే ఉద్యోగం సంపాదించలేకపోతున్నారు. ఏ ఉద్యోగానికి వెళ్లినా అనుభవం గురించే ఆరా తీస్తున్నారు. ఎలాంటి అనుభవం లేని అభ్యర్థులు ఉద్యోగం సంపాదించడం నిజంగా ఓ అరుదైన అవకాశం. ఈ నేపథ్యంలో జాతీయ అప్రెంటిస్?షిప్ పథకం ద్వారా ఇంజినీరింగ్,



నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్‌లు చేసేందుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో ఎంపికైన అభ్యర్థులు శిక్షణతో పాటు ఆర్థిక సహాయం కూడా పొందుతారు. మొత్తం మూడేళ్ల ప్రోగ్రామ్‌గా దీనిని ప్రవేశపెట్టారు. ఎంపికైన అభ్యర్థులకు నెలవారీ స్టైఫెండ్ ఇస్తారు.మెరుగైన సేవలకు అవకాశం : ఉమ్మడి మెదక్?, వికారాబాద్ జిల్లాల్లో మొత్తం 11 డిపోల్లో శిక్షణ అవకాశాలు కల్పించారు. ఇక్కడ ప్రతి దానిలో ఇద్దరు అసిస్టెంట్ మేనేజర్లు పని చేస్తున్నారు. వారు మెకానికల్, ట్రాఫిక్ విభాగాలను పర్యవేక్షిస్తారు. అధిక పని భారం కారణంగా ఆర్టీసీ పలు సవాళ్లను ఎదుర్కొం టోంది. ఈ అప్రెంటిస్?షిప్ కార్యక్రమం అమలుతో ఈ సమస్య దూరం అవుతుందని భావిస్తున్నారు. మేనేజర్లకు సహాయం చేయడా నికి అప్రెంటిస?షిప్ అభ్యర్థులు తోడైతే మెకాని కల్, ట్రాఫిక్ విభాగాల నిర్వహణ సులభం కానుంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలను అందించడం సాధ్యం కానుంది.ఎవరు అర్హులంటే? :ఇంజినీరింగ్ (మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్)జనరల్ డిగ్రీ - బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ.2020-21 ఏడాదిలో లేద ఆ తర్వాత ఈ కోర్సులను పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.నెలవారీ స్టైఫెండ్ వివరాలు : ఇంజినీరింగ్ అభ్యర్థులు మొదటి సంవత్సరంలో రూ.18,000, రెండో సంవత్సరంలో రూ.20,000, మూడో సంవత్సరంలో రూ.22,000 నెలవారీ స్టైఫెండ్‌ను తీసుకుంటారు. నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులకు రూ.16,000, రూ.17,500, రూ.19,000 లభిస్తాయిసురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ కొత్త నిర్ణయం : ఇదిలా ఉండగా, ప్రమాదాల నివారణకు ఆర్టీసీ ప్రత్యేక చర్యలు అమలు చేస్తోంది. ఇటీవల ప్రమాదాలకు గురైన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా డ్రైవర్లు తమ విధులను మొదలు పెట్టే ముందు మద్యం సేవించారా లేదా అని ధృవీకరించడానికి డిపోల్లో తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. కొందరు డ్రైవర్లు విధుల్లో ఉండగా మొబైల్ ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రారంభంలో ప్రయోగాత్మకంగా కొన్ని డిపోలను ఎంపిక చేశారు. ఈ విధానాన్ని క్రమంగా అన్ని డిపోల్లో రానున్నాయి. ప్రయాణి కులకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

## క్యాతనపల్లి ఎన్నిక సజావుగా జరిగేలా చూడండి: బాల్క సుమన్

**కరీంనగర్, ఏప్రిల్ 4:** క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికార దుర్వినియో గం చేస్తోందని విమర్శించారు. క్యాతనపల్లిలో తమ మీద రాళ్ల దాడి చేశారని మండిపడ్డారు. మంత్రి వివేక్ చెక్ బుక్ తీసుకెళ్లి తమ నేతలను కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 'నన్ను జైలుకు పంపారు.. క్యాతనపల్లిని రావణ కాష్టం చేశారు' అంటూ ఫైర్ అయ్యారు. కౌన్సిలర్లకు మూడు కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారన్నారు. 51 రోజులుగా ఊరికి దూరంగా, పండగలకు దూరంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యన్ని హత్య చేస్తున్నారని విమర్శించారు. క్యాతనప ల్లిలో వందల మంది పోలీసులు మోహరించార న్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా జరిగేలా చూడాలని బాల్క సుమన్ కోరారు. నేడు బీఆర్ఎస్ దే: గంగుల కమలాకర్రజా స్వామ్యాన్ని క్యాతనపల్లి కౌన్సిలర్లు కాపాడారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంత్రి వివేక్ ప్రజాస్వామ్యన్ని కాపాడాలని.. ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు. పోలీసు లను పెట్టి అడ్డుకుంటే సహించమని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలు



జరగకుండా వివేక్ చూడాలన్నారు. ఈరోజు బీఆర్ఎస్ దే అని.. మూడు మున్సిపాలిటీలను గెలుచుకుంటామని ఎమ్మెల్యే గంగుల కమ లాకర్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికపై ఉత్కంఠ. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్, సీపీఐ కూటమి - కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. గత అనుభవాల దృష్ట్యా పోలీసులు అప్రమత్తమ య్యారు. దాదా పు 650 మంది పోలీసులతో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఎన్ఎస్ 163యాక్ట్ అమలులో ఉండ నుంది. మున్సిపల్ కార్యాల యం వెళ్లే దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు.

## సీఎం రేవంత్ ఆదేశాలతోనే కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

**గజ్వేల్ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ శ్రేణులు చొచ్చుకెళ్లి దాడి చేయటం, సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలమ య్యారని.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆయన ఆరోపిం చారు. కాంగ్రెస్ పాలనలో దాడులు పెరిగిపో యాయని మండిపడుతూ.. ఎమ్మెల్యే కార్యాలయంపై ఇలాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు.'కేసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో



జరిగిన దాడి. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బిహార్ గ్యాంగ్‌ను తలపిస్తోంది. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా పాలనలో ప్రజా ప్రతినిధుల పై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియాపై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు. శాంతిభద్రత లను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపో యారా? ఎందుకు అడ్డుకోవడం లేదు ఒకవై పు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ.

## ఎస్ఎల్‌బీసీ పనుల వేగవంతంపై ప్రభుత్వం ఫోకస్ - తవ్వకాల కోసం విదేశాల నుంచి ప్రత్యేక పరికరాలు

**హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ పనులను వేగవంతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. రోజుకు పది నుంచి 14 మీటర్ల సొరంగం తవ్వేలా పనులు సాగాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అవసరమైన మరికొన్ని ప్రత్యేక పరికరాలను విదేశాల నుంచి త్వరగా తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తరచూ ఆరా తీస్తుండగా, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తారని చెబుతున్నారు.గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ప్రమాదంతో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో నిలిచిపోయిన పనులు తిరిగి ఈ ఏడాది ప్రారంభమయ్యాయి. అప్పటి వరకు టీబీఎం యంత్రంతో సొరంగం పనులు చేయగా, ప్రమాదంలో యంత్రం దెబ్బ తినడంతో ఆ విధానానికి స్వస్తి పలికారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించి డీబీఎం విధానంలో పనులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఫాల్ట్



షియర్ జోన్లను నిర్ధారిం చేందుకు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్‌జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలీ బోర్న్ సర్వే నిర్వహించారు.కాస్త వెనక్కి వెళ్లి - అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం : మిగిలిన సొరంగ మార్గంలో నాలుగు ప్రధాన షియర్ జోన్లను గుర్తించారు. వాటిని దృష్టిలో పెట్టుకొని పనులు సాగిస్తున్నారు. మొత్తం 43 కిలోమీటర్లకు పైగా ఉన్న సొరంగంలో ఇంకా తొమ్మిది కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన పనులు పునః ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం రెండు జరుగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు 86 మీటర్లకు పైగా తవ్వకం జరిగింది. ఒకవైపు ఎనిమిదిన్నర మీటర్లు తవ్వగా, మరోవైపు 77 మీటర్లకు పైగా తవ్వారు. ఇన్ లైట్ వైపు నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతాని కంటే కాస్త వెనక్కి వెళ్లి, అక్కడి నుంచి ఎడమ వైపునకు సొరంగం తవ్వుతున్నారు.గుర్రపునాడ ఆకారంలో తవ్వకాలు : ఇప్పటి వరకు సొరంగం వృత్తాకా రంలో పది మీటర్లతో తవ్వగా, ఇప్పుడు గుర్రపు నాడ ఆకారంలో తొమ్మిది మీటర్ల మేర తవ్వుత ున్నారు. దాంతో నీరు తీసుకునే సామర్థ్యంలో ఎలాంటి మార్పు ఉండదని అంటున్నారు. పనులను మరింత వేగవంతం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. గుత్తాదారుపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. అటు విదేశాల నుంచి మరో 3, 4 పరికరాలు రావాల్సి ఉందని, వాటిని వీలైనంత త్వరగా తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతు న్నారు.త్వరలో రేవంత్? రెడ్డి సమీక్ష : రోజుకు పది నుంచి 14 మీటర్ల వరకు సొరంగం తవ్వకం జరిగేలా చూడాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని భావిస్తున్నారు. పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్? రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అవసరమైన ఆదేశాలు ఇస్తున్నారు. ప్రాజెక్టు పనుల కోసం ప్రత్యేక పర్యవేక్షక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి, రెండు రోజుల్లో ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహించి, కొన్ని నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించారు. 2028 జూన్ నాటికి పనులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది.

## క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బీఆర్ఎస్-సీపీఐ కూటమి

**మంచిర్యాల జిల్లా:** క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ - సీపిఐ కూటమి దక్కించు కుంది. 51 రోజుల ఉత్కంఠకు తెరదించుతూ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ - 17వ వార్డు అభ్యర్థి గొడిసెల సంధ్యారాణి ఎన్నిక య్యారు. 22వ వార్డు సీపిఐ అభ్యర్థి మిట్టపల్లి సరితను వైస్ ఛైర్మన్ పదవి వరించింది. క్యాతనపల్లిలో మొత్తం 22 స్థానాలకు గానూ 14 స్థానాలలో బీఆర్ఎస్ - సీపిఐ సభ్యులు గెలిచారు. ఏడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. ఇప్పటికే 2 సార్లు వాయిదా పడ్డ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు హైకోర్టు ఆదేశాలతో అధికారులు ఇవాళ ఏర్పాట్లు చేశారు. డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో నలుగురు ఏసీపీలు, ఇద్దరు సీఐలు, 27 మంది ఎస్ఐలతో పాటు మొత్తం 650 మంది పోలీసులతో బందోబస్తు చేపట్టారు.గతంలో ఎందుకు వాయిదా పడిదంటే : క్యాతనపల్లి పురపాలక ఎన్నిక గతంలో రెండు సార్లు వాయిదా పడింది. కోరం సరిపడా సభ్యులు లేనందున పిబ్రవరి 17న




ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణతో ఎన్నిక ప్రక్రియ పూర్తి కాలేదు. ఎన్నిక సమయంలో రెండు పార్టీల సభ్యులు పరస్పరం కుర్చీలు విసురుకోవటం మహిళా అభ్యర్థులని తోసే యటంతో సమావేశంలో గందరగోళం ఏర్పడి ంది. దీంతో సరిగ్గా పాలకవర్గం ఎన్నిక జరిగిఎ ోతుంద నుకునే క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దౌర్జన్యం చేశారని ఆరోపిస్తూ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ సహా కాంగ్రెస్ సభ్యు లంతా హాలోనుంచి బయటికి వెళ్లిపోయ ారు. దీంతో ఉన్నతాధికారులు సూచనలకు మేరకు ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.మంత్రి కాన్వాయ్‌పై రాళ్ల దాడి : ఆ రోజు ఉదయం బీఆర్ఎస్, సీపీఐ సభ్యులతో కలిసి మున్సిపల్? కార్యాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ఎమ్మెల్యే కొవ్వ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్?లను పోలీసులు క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ అభ్యర్థులను మున్సిపల్ కార్యాలయానికి ఎస్కార్ట్? చేసి తీసుకెళ్లారు. వీరితో పాటు పార్టీ కార్యకర్తలు అక్కడే ఉన్న మంత్రి వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్ అటువైపుగా వెళ్తుండగా ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు పోటీ నినాదాలు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు మంత్రి కాన్వాయ్‌పై రాళ్లు విసిరారు. ఈ దాడిలో ఓ పోలీస్? కానిస్టేబుల్, ఇద్దరు కాంగ్రెస్ నాయకులకు తీవ్ర గాయల య్యాయి. వారిని వెంటనే ఆస్పత్రికి తరలిం చారు. దీంతో పదేళ్లపాటు ప్రజా ప్రతిని ధిగా పనిచేసిన సుమన్ ఈ ఎన్నికల్లో తాను ఓడిపో యానన్న కక్షతో ఇలాంటి దాడులు చేస్తున్నారని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆరోపించారు.

## కొత్త నందికొండలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజా మద్దతు



**నల్లగొండ జిల్లా :** మిర్యాలగూడ మండలంలోని కొత్త నందికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాటం మల్లికార్జున, మధు రాథోడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు ,తిప్పన విజయసింహ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, మరలా అదే ప్రభుత్వం రావాలని కోరుకుంటూ వీరంతా స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రమావత్ రమేశ్, రమావత్ సత్యం, రామావత్ మైగ్య, రామావత్ శివ, రామావత్ రవి, హనుమంతు, రామావత్ నాగ, రామావత్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పీటీసీ ఆంగోతు హాతిరాం నాయక్, దుద్దిగాల అంజయ్య, ముత్యాలు, అమరావతి సైదులు, చౌగాని భిక్షం గౌడ్, కొర్ర చిన్న

## పింఛన్ డబ్బుల కోసం వృద్ధుల రాస్తారోకో

**నారాయణపేట :** వారం రోజులుగా పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న తమకు పింఛన్ డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామానికి ( చెందిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మండల కేంద్రంలో రోడ్డుపై రాస్తారోకో ) నిర్వహించారు.హైదరాబాద్ నారాయణపేట ప్రాంతాలకు వెళ్తున్న బస్సులను అడ్డుకొని నిరసన తెలిపారు. వరలక్ష్మి అనే మహిళ పింఛను ఇచ్చేంత వరకు కదిలేది లేదని బస్సు ఎదుట బైటాయించింది. విషయం తెలుసుకున్న ఏఎస్సై ముస్తాక్ అలీ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమించాలని కోరారు. పెన్షన్‌దారులను బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వద్దకు తీసుకువెళ్లి మాట్లాడించారు. ఎందుకు పెన్షన్ ఇవ్వడం లేదంటూ ఆరా తీశారు.కంసాన్‌పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతినెలా తమ గ్రామానికి వచ్చి పింఛన్లు ఇచ్చేవారని, కాని



కొన్ని నెలలుగా తాము మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నా పింఛన్లు ఇవ్వడం లేదని పోలీసులతోనూ పోస్ట్ మాస్టర్‌తోనూ వాగ్వాదానికి దిగారు.పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పది రోజుల నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని 60 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని నగదు కొరత వల్ల ఇంకా 40 శాతం మందికి పెన్షన్లు ఇవ్వలేదని వివరించారు. పింఛన్లు పంపిణీలో జాప్యం జరుగుతుందని ఇందులో తమ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదని వివరించారు.

## ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా.. బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్

**నిర్మల్ జిల్లా:** జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు. ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి సరిపడా కోరం ఉన్నప్పటికీ.. ఎన్నికను అధికారులు వాయిదా వేయడంపై మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన ఇరుపార్టీల కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. వారికి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాన్సన్ నాయక్ ఆందోళనలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వచ్చి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికను నిర్వహించాలని, లేదంటే చనిపోయే వరకూ ఇక్కడే కూర్చుంటామని వారు తేల్చి చెప్పారు.




అలా కాకుంటే హైదరాబాద్ ఎన్నికల సంఘం వద్ద ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నిక ఎలా వాయిదా వేస్తారని కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నిరసన కారణంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఖానాపూర్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బొప్పారావు సత్యవతి కళ్లు తిరిగి పడిపోయారు. ఆమెను తోటి కౌన్సిలర్లు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా పడినప్పటికీ నేడు మరో రెండు మున్సిపాలిటీలకు ఎన్నికలు సజావుగా జరిగాయి. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్- సీపీఐ కూటమి దక్కించుకుంది. ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరిత ఏకగ్రీవం అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేకపోవడంతో ఎన్నికకు దూరంగా ఉంది. అలాగే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్, బీజేపీ కైవసం చేసుకున్నాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామల ఎన్నికయ్యారు.

## అమరావతిపై జగన్‌కు కక్ష, అసూయ పోలేదు: ఎంపీ అప్పలనాయుడు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంట్‌లో రాజధాని అమరావతి బిల్లుపై అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు మద్దతు తెలిపాయని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు) తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు సమయం ఇవ్వలేదని అనడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. దేశంలో గల 11 పార్టీల సభ్యులు లోక్‌సభ, రాజ్యసభలో రాజ ధాని అమరావతి బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపారన్నారు. ?వైసీపీ నాయకులు మాత్రం లోక్‌సభ, రాజ్యసభలో రాజధాని అమరావతి బిల్లును వ్యతిరేకించి సభ నుంచి వాకౌట్ చేసి, ఇప్పుడు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ మండిపడ్డారు. ?యావత్ దేశమంతా కూడా అమరావతిని గొప్ప నగరంగా నిర్మించగలరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై నమ్మకంతో పార్లమెంట్‌లో మద్దతు తెలిపారన్నారు ఎంపీ. కులం, మతం, పార్టీలకు అతీతంగా పార్లమె ంట్‌లో మద్దతు తెలిపితే.. జగన్ మోహన్ రెడ్డి టీం మాత్రం అమరావతిని వ్యతిరేకించి, ఈ రోజు సమయం ఇవ్వలేదని కొత్త పల్లవిని పాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ?అమరావతిపై జగన్ మోహన్ రెడ్డి, టీమ్‌కు ఇంకా కక్ష, అసూయ పోలేదని విమర్శించారు. గత ఐదేళ్లు అమరావతిని నాశనం చేయాలని ప్రయత్నం చేసిన వారికి ఇంకా బుద్ధి మారలేదన్నారు.?140 కోట్ల దేశ ప్రజల తరుపున పార్లమెంట్ సభ్యులు లోక్‌సభ, రాజ్యసభలో సుదీర్ఘంగా చర్చించారని ఎంపీ తెలిపారు. రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని అసూయతో వ్యతిరేకించి, బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి 'మావిగన్' అనే కొత్త పేరుతో మరో మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ?గత ఐదేళ్లు ఆయన ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరిట మోసం చేసినట్టే, ప్రాంతాల మధ్య విభేదాలను సృష్టించే ప్రయత్నం చేసినట్టే.. ఇప్పుడు కూడా అదే డ్రామా మొదలెట్టారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శలు గుప్పించారు.

## సీఎం పర్యటన.. ఆ ప్రాంత ప్రజల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు



**నెల్లూరు జిల్లా :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులో సీఎం చంద్రబాబు పర్యటనపై ఏమని చర్చలు సాగుతున్నాయి? ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయా? మెట్టప్రాంతం ఒకేసారిగా ఎలా అభివృద్ధి చెందుతోంది? జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కాకర్ల గురించి ఉదయగిరి వాసులు ఏమంటున్నారు? ఆసక్తికర అంశాలతో ప్రత్యేక కథనం మీకోసం. .మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో దశాబ్దాల కాలంగా తాగు, సాగునీటి సమస్యలు ఉన్నాయి. సువిశాలమైన భూములు ఉన్నప్పటికీ నీరనేది లేక పంటలు పండవు. అయిదు, ఆరు వందల అడుగుల లోతున బోర్లు వేసినా నీళ్లు పడేవి కావు. వేసవిలో తాగునీటి కష్టాలు చెప్పేవికావు. రోడ్డు మార్గాలు ఉండవు. విసిరే సినట్టు అక్కడో ఊరు, అక్కడో ఊరు. ఊళ్లకి ఊళ్ల జనం పనుల కోసం వలసలు వెళుతుం టారు. ఆ క్రమంలో.. అభివృద్ధి అనేది కేవలం పట్టణాలు, నగరాలకే పరిమితం కాకూడదు... అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది. ఇటీవల చంద్ర బాబు వింజమూరులో పర్యటించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ వింజమూరు దాహార్తి తీర్చాలని భావించారు. నేతలతో చర్చించారు. చెత్తచెదారాలతో ఓ వైపు డంపింగ్ యార్డుని.. మరో వైపు ముళ్లకంప చెట్లు, నల్లతుమ్మ చెట్లతో కళావిహీనంగా కనిపించే.. వింజమూరు చెరువుని శుభ్రం చేయించారు. ఐకమత్యంతో అందరూ కలిసికట్టుగా పనిచేశారు. చెరువుని చూడచక్కగా తీర్చిదిద్దారు. రోడ్లు వెడల్పు చేశారు. పార్కు ఏర్పాటు చేసి, ఓ పర్యాటక ప్రాంతంగా మార్చారు. చంద్రబాబు హెలికాప్టర్ దిగి, చెరువుని చూస్తూ ప్రజావేదిక వద్దకి వచ్చారు. గతంలో జన్మభూమి పేరుతో చెరువులని అభివృద్ధి చేసిన విషయాలని గుర్తు తెచ్చుకున్నారు. మీరు నీటికోసం ఎంత కష్టపడుతున్నారో నాకు తెలుసు.. వింజమూరు చెరువుని అద్భుతంగా చేశారు. ఇప్పుడే హామీ ఇస్తున్నా.. రూ.35కోట్లు నిధులు కేటాయిస్తున్నా.. ఆరు నెలల్లో వింజమూరు చెరువు సోమశిల నీటితో నింపుతాం.. అంటూ హామీ ఇచ్చారు. అంతే.. చంద్రబాబు ఏమి హామీ ఇస్తారో? నీటి కష్టాలు తీరుస్తారో? లేదో?.. అనుకుంటూ మారుమూల కుగ్రామాల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఆనందానికి హద్దు లేదు. ఒక్కసారిగా ప్రజావేదిక కరతాళ ధ్వనుల తో హోరెత్తింది. చంద్రబాబు ఓ గొప్ప పనిచేశా డని ఉదయగిరి వాసులు చర్చిస్తున్నారు. రాజోలు నుంచి వింజమూరుకి సోమశిల జలాలు వస్తే.. నడిమధ్యన మరో 15 గ్రామాలకి నీటి కష్టాలు తీరుతాయి. గోదావరి పుష్కరాలలోపు పోలవరం ప్రారంభిస్తామనే హామీ ఆనందాన్ని ఇస్తుంది. గోదావరి జలాలు కృష్ణానదికి తెచ్చి.. కృష్ణా జలాలని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాలకి తీసుకువెళ్లే మార్గం సుగమం అవుతుంది. ఉదయగిరి పల్లెలకీ నీటి కొరత తీరే అవకాశాలు కనిపిస్తున్నాయని చర్చలు సాగుతున్నాయి. ఉదయగిరికి ప్రస్తుతం కావలి - సీతారామపురం, ఏర్పేడు - నకిరికల్లు, అద్దంకి - పోరుమామిళ్ల, అద్దంకి - బెంగుళూరు పారిశ్రామికవేత్తలు ఉదయగిరి వైపు చూస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వచ్చాయి. వాటి స్థాపనకి భూ సేకరణ జరుగుతుంది. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కాకర్ల భూసేకరణ త్వరగా జరిగి, వీలైనంత త్వరగా పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు కృషి చేస్తున్నారు. అవి ఏర్పాటైతే, వాటికి అనుబంధంగా కొన్ని, ఇతర పరిశ్రమలు మరికొన్ని వచ్చే అవకాశాలు ఉన్నాయి. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే పనులూ పూర్తవుతున్నాయి. చంద్రబాబు తన పర్యటనలో నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. గ్రూపులు పక్కన పెట్టాలని.. అందరూ కలిసి ఐకమత్యంగా ఉండాలని.. సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. ఐకమత్యంగా ఉంటేనే, ఉదయగిరిని అభివృద్ధి చేయగలరని సూచించారు. ఉదయగిరిలో వైసీపీ కనుమరుగు అవుతుంది. గత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి శాంతమ్మ ఎన్నికలకి ముందే టీడీపీలో చేరారు. గత ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి వైసీపీ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన గ్రామాల్లోకి వచ్చిన దాఖలాలు లేవు. గత ఎన్నికల ప్రచారాల్లోనే చాలా గ్రామాల ప్రజలు మీరు ఏమి చేశారంటూ రాజగోపాల్ రెడ్డిని నిలదీశారు. ఉన్న కొద్ది మంది నేతలు, శ్రేణులు సైలెంట్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో.. ఉదయగిరిపై దృష్టిసారిస్తే.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే వీలుంది. కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా.. నీటి కష్టాలు తీరుస్తుందని, పరిశ్రమలు తెస్తుందని, అభివృద్ధి చేస్తుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు ఇదే ని ఎంత వరకు కొనసాగిస్తారో.. చూడాలి..!

## కుట్రతోనే తెరపైకి మావిగన్ పేరు.. జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు సీరియస్



**అమరావతి, ఏప్రిల్ 4:** వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడుతీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిపై వైసీపీకి ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఇది ఒక ఇంటి వ్యవహారం కాదని.. చంద్రబాబు నాయుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. అందరినీ సంప్రదించి అమరావతిని నిర్ణయించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని విడదీసిన సమయంలో కాంగ్రెస్ నేతలు అందరూ ఉన్నారని.. ఇప్పుడు వారంతా వైసీపీలో ఉన్నారని తెలిపారు. ఉత్తరాంధ్రకు చెందిన వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కూడా ఉన్నారని చెప్పారు. ఆ రోజు ఫలానా ప్రాంతం రాజధాని అని ఎందుకు నిర్ణయించలేదని మంత్రి ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడిని ప్రజలు గెలిపించారని మంత్రి తెలిపారు. అమరావతి నిర్ణయానికి ఆ రోజు అందరూ కలిసి మద్దతు ఇచ్చారని.. జగన్ మోహన్ రెడ్డి కూడా సమర్థించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. ప్రజలు ఒక్క ఛాన్స్ అని జగన్‌కు మద్దతు ఇచ్చారని మంత్రి అన్నారు. కానీ జగన్ ఎలా వ్యవహరించారో ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. రాజధానిపై కక్ష కట్టి నాశనం చేశారని మండిపడ్డారు. అమరావతిని స్మశానం, ఎడారి అని అన్నారని.. కులం రంగు పూసి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అధికారం కోసం దేనికైనా తెగిస్తారని మంత్రి వ్యాఖ్యానించారు.

మూడు రాజధానుల పేరు చెప్పి ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించారని మంత్రి ఆరోపించారు. ఒక్క అమరావతే కాదని.. అన్ని జిల్లాలను అభివృద్ధి చేసే ప్రణాళిక చంద్రబాబు రూపొందించారని వివరించారు. జగన్‌కు విశ్వసనీయత ఎక్కడుందని ప్రశ్నించారు. రాజధాని అంశంపై తొమ్మిది సార్లు మాట మార్చిన జగన్‌కు విశ్వసనీయత ఎక్కడుందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. దేశంలోని అన్ని పార్టీలు అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లును సమర్థించగా వైసీపీ మాత్రం వాకౌట్ చేసిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. వైసీపీ నేతలకు రాష్ట్రంలో ఉండే అర్హత ఉందా అని మంత్రి ప్రశ్నించారు. కుట్రతోనే జగన్ మావిగన్ పేరు తీసుకొచ్చి అమరావతి ఆనందాన్ని డైవర్ట్ చేయాలని చూశారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి తిరగబడాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి చంద్రబాబు ఏమీ చేయలేరని జగన్ అనుకున్నారని తెలిపారు. రాజధాని ఒక్కరోజులో అయ్యేది కాదని.. నిరంతరం అభివృద్ధి జరుగుతుందని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్నట్లే అమరావతి కూడా అలానే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు వివరించారన్నారు. మావిగన్‌పై జగన్ తన నాయకులను పిలిపించి అడిగితే అసలు రంగు బయటపడుతుందన్నారు. 2019లో చేసిన తప్పు మళ్లీ చేయమని, ఈ సారి చేసిన అభివృద్ధిని ప్రజల దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## రాజమండ్రిలో మరోసారి బయటపడ్డ పాల కల్తీ



**రాజమండ్రి, ఏప్రిల్ 4:** రాజమండ్రిలో మరో సారి పాలలో కల్తీ బయటపడింది. ఆహార పరిర క్షణ అధికారులు 190 పాల నమూనాలను సేకరించి లాబరేటరీలకు పంపించారు. అందు లో 9 నమూనాల్లో కల్తీ ఉన్నట్టు నిర్ధారణ అయి ంది. 9 మంది వ్యాపారుల వద్ద సేకరించిన పాలల్లో డిటర్జెంట్, యూరియా, పిండి పదా ర్థాలు కలిపినట్టు ల్యాబ్ నివేదికలు వెల్లడించాయి. ఇప్పటికే రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 16 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే మరోసారి ఇలాంటి కల్తీ బయటపడటం స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది. ఫిబ్రవరి 16న జరిగిన కల్తీ పాల ఘటనలో 20 మంది కిడ్నీ సంబంధిత అనూరియా వ్యాధికి గురైన విషయం తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు చిన్నారులు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పాల కల్తీని అరికట్టడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఒక్క ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. ఆహార కల్తీ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పందించారు. లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు చేస్తే ఐదు లక్షల రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

## జగన్ మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ శివనాథ్ రియాక్షన్



**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 4:** మాజీ సీఎం, వైసీపీ అధినేత నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మావిగన్ వ్యాఖ్యలపై ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఓ కామెడీ పీస్ జగన్ మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ రాష్ట్రానికైనా రాజధాని అంటే ఒక మహత్తర ప్రదేశమన్నారు. జగన్ రాజధానిని కామెడీ పీస్‌గా మార్చారంటూ మండిపడ్డారు. మావిగన్ అంటూ నోటికొచ్చినట్లుగా జగన్ మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. ఇటువంటి కామెడీ పీస్‌లు రాష్ట్ర రాజకీయాలలో పనికిరారన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించడం వైసీపీకి మింగుడు పడటం లేదని అన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందే సమయంలో తాను పార్లమెంట్‌లో సభ్యుడుగా ఉన్నందుకు ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నట్లు ఎంపీ తెలిపారు. అమరావతి శాశ్వత రాజధాని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగన్, వైసీపీ కామెడీ పీస్‌లు తప్ప అందరూ సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని దేశంలో అన్ని పార్టీల నాయకులు కొనియాడుతున్నారని తెలిపారు. వైసీపీ వంటి పార్టీ త్వరలో రాష్ట్రంలో కనుమరుగవడం ఖాయమని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

## మరో ఆలోచన లేదు, సస్పెండ్ చేస్తా.. మీరే తేల్చుకోండి'.. చంద్రబాబు సీరియస్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ నేతలకు కూడా సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పల్నాడు జిల్లా ఎస్పీ ఆఫీసులో లీగల్ అడ్వైజర్ విషయంలో అరవిందబాబు హంగామా చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఎమ్మెల్యే అరవిందబాబు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి వివరణ ఇచ్చారు. ఈ నివేదికను చంద్రబాబుకు అందజేశారు. ఈ క్రమంలో చంద్రబాబు ఘాటుగా స్పందించారు. పార్టీలో కొందరు నేతలు ప్రవర్తించిన తీరు సరిగాలేదని.. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎవరినైనా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు చంద్రబాబు. కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని పణంగా పెట్టేందుకు సిద్ధంగా లేనని తేల్చి చెప్పారు. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే.. మరో ఆలోచన లేకుండా సస్పెండ్ చేస్తానని సీరియస్ అయ్యారు. రాజకీయాల్లో క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారో.. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారో.. తేల్చుకోవాలని హెచ్చరించారు. అంతకముందు చదలవాడ అరవిందబాబు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఎస్పీ ఆఫీస్ ఘటనపై లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. పార్టీ ఆదేశాలు ఉల్లంఘించే ఉద్దేశం లేదని.. అనుకోకుండా ఇదంతా జరిగిందన్నారు నరసరావుపేట ఎమ్మెల్యే. భవిష్యత్‌లో మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటానన్నారు. గతంలో కూడా ఇలాగే ఉద్యోగాలు ఇవ్వాలంటూ అధికారులపై ఒత్తిడి చేసిన విషయాన్ని పల్లా శ్రీనివాసరావు అరవిందబాబు దగ్గర ప్రస్తావించారు. మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని స్వయంగా చంద్రబాబు మాటగా చెబుతున్నానన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఊరుకునేది లేదన్నారు. అధ్యక్షుడు, ఇన్‌ఛార్జి మంత్రితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఇటీవల నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు జిల్లా ఎస్పీ ఆఫీసులో హంగామా చేశారు. దాదాపు 10 గంటల పాటూ అక్కడే బైఠాయించారు. పల్నాడు జిల్లా పోలీసు సెల్ న్యాయ సలహాదారు పదవి విషయంలో పట్టుబట్టారు. తాను సూచించిన వ్యక్తి పేరును ఎందుకు ఆమోదించలేదంటూ ప్రశ్నించారు. ఆర్డర్ కాపీ కావాల్సిందేనని పట్టుబట్టి అక్కడే బైఠాయించారు. తాను 8 నెలల క్రితం న్యాయసలహాదారు పదవి కోసం సిఫార్సు చేస్తూ ఎస్పీ కార్యాలయానికి లేఖ పంపానన్నారు. ఇప్పటి వరకు ఎందుకు సంతకం చేయలేదని ప్రశ్నించారు. ఈ అంశాన్ని పరిశీలించి సంతకం చేస్తానని ఎస్పీ చెప్పినా సరే ఎమ్మెల్యే వినలేదు. ఎస్పీ అక్కడి నుంచి వెళ్లొచ్చి ఆ లేఖపై సంతకం చేసి డీజీ ఆఫీసుకు పంపారు. అయినా అరవిందబాబు అక్కడే ఉన్నారు.. నియామకంపై ఉత్తర్వులు ఇవ్వాల్సిందేనన్నారు. 10 గంటల హైడ్రామా తర్వాత ఆయన అక్కడి నుంచి వెళ్లారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం సీరియస్‌గా స్పందించింది.. వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## వైసీపీ కుట్రలు సహించం.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం

**అమరావతి:** వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు.

## మావిగన్ ట్రోలింగ్ చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి: మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి, ఏప్రిల్ 4:** మావిగన్ విషయంలో ప్రజలు చేస్తున్న ట్రోలింగ్ చూసైనా వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత కొన్నాళ్లుగా సాగుతున్న సందిగ్ధతకు తెరపడిందని.. అమరావతే రాష్ట్ర శాశ్వత రాజధాని అయిందని తెలిపారు. రాజధాని అమరావతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గతంలోనే అసెంబ్లీ వేదికగా తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించారని గుర్తు చేశారు. కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. 'పార్లమెంట్‌లో రాజధానిపై చట్టం ఆమోదం పొందిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తమ అభిప్రాయాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. అమరావతి విషయంలో వైసీపీ నేతలు తమ అక్కసు వెళ్లబోసుకుంటున్నారు. అందుకే ఇప్పటికీ అర్థం లేని విమర్శలు చేస్తున్నారు. అమరావతికి ప్రజల మద్దతు ఉంది. మావిగన్ విషయంలో ప్రజలు చేస్తున్న ట్రోలింగ్ చూసైనా వైసీపీ నేతల బుద్ధి తెచ్చుకోవాలి'.. అని అన్నారు. సినిమా పరిశ్రమకు అండగా కూటమి ప్రభుత్వం..సినీ పరిశ్రమ అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో సినిమా షూటింగ్స్ నిర్వహించుకోవడానికి అవసరమైన అన్ని అనుమతులనూ ప్రభుత్వం సులభతరం చేస్తోంది. అంతేకాదు, ఏపీని షూటింగ్ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. చిత్ర పరిశ్రమల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని.. సినిమా టికెట్ల ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. సినిమా రంగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది' అని అన్నారు.

# బంగాల్‌లో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి- ఈసీ ఆదేశాలు



**బంగాల్:** బంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా మారుతున్న వేళ, మాల్దా జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటన దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక ఆదేశాలు జారీ చేస్తూ, రాష్ట్రంలో ఎన్నికలు పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలఆ ఆదేశాలు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌తో పాటు డివిజనల్ కమిషనర్లు, జిల్లా మెజిస్ట్రేట్లు, ఎస్పీలు, సీనియర్ పోలీస్ అధికారులందరికీ వర్తిస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి భయం, హింస, బెదిరింపులు, ఓటర్లను ప్రలోభపెట్టడం, బూత్ క్యాప్చరింగ్, బూత్ జ్యామింగ్ వంటి అక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని స్పష్టంగా ఆదేశించింది. ఇటీవల మాల్దా జిల్లాలో చోటుచేసుకున్న సంఘటన పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఓటర్ల జాబితా సవరణలో భారీగా పేర్లు తొలగించారన్న ఆరోపణలతో గ్రామస్థులు ఆగ్రహానికి గురై, ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించారు. వీరిలో ముగ్గురు మహిళా అధికారులూ ఉండటం గమనార్హం. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా చర్చలు మొదలయ్యాయి.

తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమన్న సుప్రీంకోర్టుఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థ పనితీరును అడ్డుకోవడానికి చేసిన ధైర్యవంతమైన ప్రయత్నంగా దీన్ని అభివర్ణించింది. ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ రాష్ట్ర అధికారులు తక్షణ చర్యలు తీసుకోలేదని కోర్టు ఆక్షేపించింది. గంటల తరబడి ఆ అధికారులకు ఆహారం, నీరు కూడా అందకపోవడం తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ)కి అప్పగించారు. ఇప్పటికే ఎన్ఐఏ బృందం దర్యాప్తు ప్రారంభించగా, ప్రాథమిక నివేదికను నేరుగా సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. ఈ కేసు తదుపరి విచారణ ఏప్రిల్ 6న జరగనుంది. సంబంధిత అధికారులు వర్చువల్‌గా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.అదే సమయంలో, రాష్ట్రంలో ఎన్నికల రాజకీయాలు కూడా వేడెక్కుతున్నాయి. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ప్రక్రియ వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయంటూ ఆరోపిస్తున్నారు. మరోవైపు, భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారిపై తృణమూల్ కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ అధికారి బీజేపీ అభ్యర్థి సువేందు అధికారికు సన్నిహితుడని ఆరోపిస్తూ, వెంటనే ఆయనను మార్చాలని డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని, అలాంటి అనుమానాలు ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తాయని టీఎంసీ పేర్కొంది. రిటర్నింగ్ అధికారికి ఎన్నికలలో కీలక బాధ్యతలు ఉంటాయని, నామినేషన్ల పరిశీలన నుంచి ఫలితాల ప్రకటింపు వరకు అన్ని ప్రక్రియల్లో ఆయన పాత్ర ముఖ్యమని టీఎంసీ గుర్తుచేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 మరియు ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని పేర్కొంది. ఇక 2021 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాల్లో 213 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. బీజేపీ 77 స్థానాలకు పెరిగినా, కాంగ్రెస్ మరియు వామపక్షాలు ఖాతా తెరవలేకపోయాయి. మొత్తంగా చూస్తే, మాల్దా ఘటనతో బంగాల్ రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. ఒకవైపు ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుండగా, మరోవైపు రాజకీయ ఆరోపణలు, ప్రతిఆరోపణలు వేడెక్కుతున్నాయి. ఈ పరిణామాలు రానున్న ఎన్నికలపై ఎంత ప్రభావం చూపిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.


# ఘోరం: బావిలోకి దూసుకెళ్లిన కారు- ఒకే కుటుంబంలోని 9మంది మృతి



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ ఎర్టిగా కారు బావిలోకి దూసుకెళ్లడంతో ఆరుగురు చిన్నారులతో సహా 9 మంది మరణించారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల సమాచారం ప్రకారం, జిల్లాలోని దిండోరి తాలూకా శివాజీనగర్ ప్రాంతంలోని రాజ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం ఒక ప్రైవేట్ గెట్ టుగెదర్ పార్టీ జరిగింది. ఆ కార్యక్రమానికి నగరం, చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఈవెంట్ ముగిసిన తర్వాత, దిండోరికి చెందిన దర్గోడే కుటుంబం ఎర్టిగా కారులో ఇంటికి తిరిగి బయలుదేరారు.

అదే సమయంలో, వివాహ మండపం సమీపంలోని పొలంలో ఉన్న బావిలో కారు పడిపోవడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఘటన జరిగినట్లు తెలియగానే పోలీసులు, అత్యవసర సేవల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, బావి నీటితో నిండి ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. అర్ధరాత్రి సమయంలో రెండు క్రేన్లు, ఈతగాళ్ల సహాయంతో కారును, అందులో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. ప్రమాదంలో చనిపోయిన వారిని రాఖీ సునీల్ దర్గోడ్, ఆశా అనిల్ దర్గోడ్, సృష్టి అనిల్ దర్గోడ్, సునీల్ దర్గోడ్, శ్రేయాష్ దర్గోడ్, మాధురి దర్గోడ్, సమృద్ధి దర్గోడ్, రేష్మా దర్గోడ్, శ్రావణి దర్గోడ్‌గా పోలీసులు గుర్తించారు.

# హిందీ రాష్ట్రాల విద్యార్థులు దక్షిణాది భాషలు నేర్చుకుంటారా.



**చెన్నై:** కేంద్ర సర్కారు పైన, సీబీఎస్ఈ పైన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో 2026–27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనపై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నమని మండిపడ్డారు. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా తీసుకొచ్చిన ఈ పాలసీని తమిళనాడు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నది.ఈ నేపథ్యంలో స్టాలిన్ మరోసారి ఘాటుగా స్పందించారు. ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదని, భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నమని విమర్శించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇతర ప్రాంతీయ భాషలను పక్కనపెట్టి హిందీకి అగ్రస్థానం కల్పిస్తోందని ఆరోపించారు. భాషా విధానం పేరుతో హిందీయేతర రాష్ట్రాల్లో హిందీని విస్తరించాలని చూస్తున్నారని, దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు ఇది బలవంతంగా హిందీని నేర్పడమే తప్ప మరొకటి కాదని అన్నారు.'హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి దక్షిణాది భాషలను తప్పనిసరిగా నేర్చుకుంటారా..? అని' అని స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్రీయ విద్యాలయాల్లో తమిళాన్ని తప్పనిసరి చేయడంలో విఫలమైన కేంద్రం, ఇప్పుడు రాష్ట్రాలకు భాషల గురించి నీతులు చెప్పడం ద్వంద్వ నీతికి పరాకాష్ఠ అని ఎద్దేవా చేశారు. ఈ విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, ఆర్థిక ప్రణాళికలు ఉన్నాయా..? అని నిలదీశారు.

# ఎన్నికల ప్రచారంలో శశిథరూర్ కాన్వాయ్‌ను అడ్డుకుని, సెక్యూరిటీపై దాడి



**కేరళ శ:**ాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ కాన్వాయ్‌ను అడ్డుకుని, సెక్యూరిటీ సిబ్బందిపై దాడిచేశారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి మలప్పురం జిల్లాలో చోటుచేసుకుంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా థరూర్ మలప్పురం జిల్లాలోని వాండూర్‌కు వెళ్తుండగా.. తిరువల్లి చలిథూడు వంతెన సమీపంలో కాన్వాయ్‌ను కొందరు అడ్డుకున్నారు. తిరువనంతపురం ఎంపీ ముందు సీటులో కూర్చుని ఉండగా, కొందరు వ్యక్తులు ఆయన వాహనం చుట్టుముట్టి, నినాదాలు చేయడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ఘటనను నిర్ధారించిన శశిథరూర్ .. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని ఎల్డీఎఫ్, కమ్యూనిస్టల నాయకత్వంలోని యూడీఎఫ్ మధ్య ప్రధాన పోటీ నెలకుంది. నా సెక్యూరిటీ గార్డుపై జరిగిన దాడి దురదృష్టకరం.. ఈ సంఘటన గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ పలువురు నుంచి సందేశాలు, కాల్స్ నా హృదయాన్ని కదలించాయి. ఆయన క్షేమంగా ఉన్నాడు.. నాకు ఎలాంటి హాని జరగలేదు. స్నేహితులు, శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు" అని శశిథరూర్ ట్వీట్ చేశారు. ఈ ఘటన తర్వాత రెండు చోట్ల తన ఎన్నికల ప్రచారం యథావిధిగా సాగిందని ఆయన చెప్పారు. సెక్యూరిటీ గార్డుపై ఐదుగురు వ్యక్తులు దాడిచేసినట్టు ఆయన చెప్పారు. మేము ధైర్యంగా ముందుకు సాగి, ప్రణాళిక ప్రకారం మరో రెండు కార్యక్రమాలను పూర్తి చేశాం... మా ప్రచార కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం ఏర్పడలేదు" అని ఆయన తెలిపారు. దాడికి గురైన సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు ఆధారంగా వాండూర్ పోలీసులు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఒకరైన కలికావుకి చెందిన ఉమ్మరాపై నాన్–బెయిల్‌బుల్ కేసు నమోదయ్యింది. ఈ ఘటనలో మొత్తం ఐదుగురిపై కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు. అయితే, నిందితులు ఎంపీ కాన్వాయ్‌ను ఎందుకు అడ్డుకున్నారు? ఈ దాడికి గల కారణాలు ఏంటి? అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. దర్యాప్తు జరుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. మొత్తం 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీకి ఏప్రిల్ 9 పోలింగ్ జరగనుండగా.. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు.

# కేరళ మైనార్టీలు ఎటువైపు యూడీఎఫ్ వైపు మొగ్గు చూపుతారాఎల్‌డీఎఫ్,ను ఆదరిస్తారా




ఇప్పుడు కేరళలోని అన్ని రాజకీయ పార్టీల ఫోకస్ మైనార్టీ వర్గాలపైనే ఉంది. ఎందుకంటే ఎన్నికల ఫలితాలను డిసైడ్ చేయడంలో ఆ వర్గాలదే అత్యంత కీలక పాత్ర. కేరళ జనాభాలో దాదాపు 27 శాతం మంది ముస్లింలు, దాదాపు 18 శాతం మంది క్రైస్తవులు ఉన్నారు. అంటే ఈ రెండు మైనార్టీ వర్గాల జనాభానే 45 శాతం దాకా ఉంది. అందుకే వీరిని ప్రసన్నం చేసుకునే పార్టీలకే ఎన్నికల్లో గెలుపు అవకాశాలు పెరుగుతాయి. ముస్లిం, క్రైస్తవ వర్గాల ఓట్ల కోసం అధికార సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్ ), విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్ –) హోరాహోరీగా తలపడుతున్నాయి. యూడీఎఫ్ కూటమిలో కాంగ్రెస్ తర్వాత రెండో అతిపెద్ద పార్టీగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఉంది. ఇంతకీ ఈ రెండు కూటముల్లో కేరళ మైనార్టీలు ఎటువైపు నిలుస్తారు ? యూడీఎఫ్ వైపు మొగ్గు చూపుతారా వామపక్ష ఎల్‌డీఎఫ్‌ను ఆదరిస్తారా? ఈ కథనంలో తెలుసుకుందాం. ముస్లిం ఓటర్లు – ప్రధాన జిల్లాలుకేరళలోని మలప్పురం, కోజికోడ్, కాసరగోడ్, కన్నూర్, వయనాడ్ వంటి ఉత్తర కేరళ జిల్లాల్లో ముస్లిం ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కేరళకు చెందిన సుమారు 25 లక్షల మంది ముస్లిం ఓటర్లు గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్నారు. వీరి ఓట్లు కూడా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. యూడీఎఫ్ కూటమిలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాల్లోని ముస్లిం జనాభాలో గణనీయమైన పట్టు ఉంది. ఉత్తర కేరళలోని మలప్పురం జిల్లా ఈ పార్టీకి కంచుకోట లాంటిది. ఈ పార్టీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 25 స్థానాల్లో పోటీ చేసి 15 స్థానాలను, 2016లో 18 స్థానాలను గెలుచుకుంది. సాంప్రదాయకంగా ముస్లిం ఓటర్లు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్‌కు మద్దతుగా ఉండేవారు. అయితే, ఇటీవలె జరిగిన లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కూడా వీరి మద్దతును గణనీయంగా పొందగలిగింది.క్రైస్తవ ఓటర్లు – ప్రధాన జిల్లాలుకేరళలోని కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, పతనంతిట్ట జిల్లాల్లో క్రైస్తవ ఓటర్లు పెద్దసంఖ్యలో ఉన్నారు. ఈ జిల్లాల్లో క్రైస్తవ సంప్రదాయ చర్చిల పరిధిలో ఉంటుంది. ఎర్నాకుళం అనేది జాకోబైట్ ( చర్చిలకు బలమైన కేంద్రం. పతనంతిట్ట, తిరువనంతపురం (నేయ్యట్టింకర తాలూకా) జిల్లాల్లోనూ గణనీయమైన సంఖ్యలో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (), ఇతర ప్రొటెస్టంట్ క్రైస్తవులు ఉన్నారు. కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, త్రిసూర్ జిల్లాల్లో సగటున 36 శాతానికిపైగా క్రైస్తవ జనాభాతో ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే కీలక పాత్రను పోషిస్తాయి.

# రేసులో లేను.. పోటీ చేయడం లేదు




**చెన్నై:** బీజేపీ నేత కే అన్నామలై తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. శుక్రవారం రిలీజైన బీజేపీ జాబితాలో ఆయన పేరు లేదు. తానేమీ ఎన్నికల రేసులో లేనట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఇంచార్జ్.. పీయూష్ గోయల్‌కు కూడా వెల్లడించినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 23వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తానేమీ పోటీ చేయడం లేదని బీజేపీ తమిళనాడు మాజీ చీఫ్ అన్నామలై వెల్లడించా రు. ఒకవేళ కావాలనుకుంటే తాను ఏ నియోజకవర్గం నుంచైనా పోటీ చేసేవాడినన్నారు. కానీ ఇప్పుడు కేవలం బీజేపీ, ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోసం మాత్రమే పనిచేయనున్నట్లు చెప్పారు. తమిళనాడులో ప్రచారం నిర్వహించడమే తన పాత్ర అని తెలిపారు. పుదుచ్చేరి, కేరళలో ఏప్రిల్ 7వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి, అప్పటి వరకు ఆ రాష్ట్రాల్లో, ఆ తర్వాత తమిళనాడులో తాను ప్రచారం చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

# 9 మంది ఓటర్ల కోసం 150 కి.మీ వెళ్లాల్సిందే




**చెన్నై:** కన్నియాకుమారి జిల్లా పద్మనాభపురం నియోజకవర్గం పరిధిలోని ఓ పోలింగ్ కేంద్రంలో 9 మంది ఓటర్లుండగా, ఎన్నికల అధికారులు సుమారు 150 కి.మీ పయనించాల్సిన పరిస్థితులన్నాయి. ఈ కేంద్రం పేచ్చిపారై పంచాయతీలోని మేల్‌గోదయారులో ఉంది. ఈ ప్రాంతంలోని విద్యుదుత్పత్తి కేంద్రం ప్రాంగణంలోని క్వార్టర్స్‌లో నివసిస్తున్న ఉద్యోగులే ఇక్కడ ఓటర్లు. కీల్‌గోదయారు నుంచి మేల్‌గోదయారుకు 'వింఛ్'లో విద్యుత్ బోర్డు ఉద్యోగులు మాత్రమే వెళ్లాల్సి ఉండడంతో, నాగర్‌కోయిల్, కలక్కాడు, చేరన్‌మహాదేవి, కల్లిడైకుర్చి, మణిముత్తారు.మాంజోలై మీదుగా చుట్టు వెళ్లాల్సి ఉంది. ఈ కారణంగా, ప్రతి ఎన్నికల్లోను అధికారులు ఈవీఎంలు పట్టుకుని సుమారు 150 కి.మీ ప్రయాణిస్తుంటారు. ఈ నెల 23వ తేదీ జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో 9 మంది ఓటర్ల కోసం కులశేఖరం, తిరువట్టారు తాలూకా కార్యాలయాల నుంచి ఎన్నికల అధికారులు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు.

# ఇరాన్‌లో 3,500 మంది.. ఇజ్రాయెల్‌లో 19 మంది పశ్చిమాసియాలో భారీ ప్రాణ నష్టం



**అమెరికా:** ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై దాడి చేయడంతో ప్రారంభమైన యుద్ధం ఆరో వారానికి చేరుకుంది. ఈ యుద్ధ ప్రభావం ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్‌తో పాటు గల్ఫ్ దేశాలకు, ఆ దేశాల్లోని అమెరికా స్థావరాలకు తీవ్ర నష్టం కలిగించింది. భారీగా ఆర్థిక నష్టం మాత్రమే కాదు.. ప్రాణ నష్టం కూడా సంభవించింది. ముఖ్యంగా ఇరాన్‌లో వేల మంది ఈ యుద్ధం కారణంగా ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో వందల మంది గాయపడ్డారు యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లో 3,531 మంది మరణించారని అమెరికాకు చెందిన హక్కుల సంఘం హెచ్ఆర్ఏఎన్ఏ తెలిపింది. వీరిలో 1,607 మంది సామాన్య పౌరులు ఉన్నారని తెలిపింది. వీరిలో 244 మంది పిల్లలు కూడా ఉన్నారని పేర్కొంది. క్షేత్రస్థాయి నివేదికలు, స్థానికుల సమాచారం, వైద్య, అత్యవసర వనరులు, అధికారిక ప్రకటనల ఆధారంగా తాము సేకరించిన సమాచారం ప్రకారం ఇరాన్‌లో 3500 మందికి పైగా చనిపోయారని పేర్కొంది మరోవైపు రెడ్‌క్రాస్ మాత్రం.. అమెరికా–ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇరాన్‌లో ఇప్పటివరకు కనీసం 1,900 మంది మరణించగా, 20,000 మంది గాయపడ్డారని పేర్కొంది. ఇక, మార్చి 2 నుంచి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 124 మంది చిన్నారులతో సహా దాదాపు 1,368 మంది లెబనాన్ పౌరులు మరణించారని లెబనీస్ అధికారులు చెబుతున్నారు. ఇక, లెబనీస్ సాయుధ సంస్థ హిజ్బుల్లాకు చెందిన 400 మంది సైనికులు మరణించారని సమాచారం. అలాగే ఈ సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాక్‌లో 108 మంది మరణించారటఇరాన్, లెబనాన్ నుంచి ప్రయోగించిన క్షిపణుల దాడిలో ఇజ్రాయెల్‌లో 19 మంది మరణించినట్లు ఇజ్రాయెల్ అంబులెన్స్ సర్వీస్ తెలిపింది (). దక్షిణ లెబనాన్‌లో తమకు చెందిన 10 మంది సైనికులు మరణించారని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. ఇక, ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన పదమూడు మంది సైనికులు మరణించారు. అమెరికా సైనిక ఇంధన సరఫరా విమానం కూలిపోవడంతో ఆరుగురు మరణించినట్లు అమెరికా సైన్యం తెలిపింది. కాగా మరో ఏడుగురు ఇరాన్ క్షిపణి దాడుల కారణంగా మరణించినట్లు పేర్కొంది.

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి స్పూద్యం కాగలదు.




# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

### ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది


### తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం

**చెన్నై,ఏప్రిల్4:** 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు. ÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి



చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడి ఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

# ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత



### సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**పల్నాడు,ఏప్రిల్4:** దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ఇంత అల్పత్వమా..!

కేరళ ఎన్నికల ప్రచారం ఈసారి ఒక అసాధారణ, విచిత్ర రాజకీయ ప్రదర్శనగా మారింది. విధానాలు, అభివృద్ధి నమూనాలు, ప్రజా సమస్యలపై సీరియస్ చర్చలు జరగాల్సిన వేదిక.. ఇప్పుడు "వింత సూత్రీకరణల సర్కస్"గా మారిపోవడం విస్తుగొలుపుతోంది. ఈ సర్కస్‌లో పుట్టిన తాజా సూత్రం "ఎల్డీఎఫ్ంబీజేపీ = రెండూ ఒకటే!" ఈ మహత్తర సూత్రావిష్కరణకు శిల్పులుగా నిలిచిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి గార్లు, రాజకీయ తత్వశాస్త్రానికే కొత్త నిర్వచనం రాస్తున్నామన్న భ్రమల్లో ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. మార్క్స్ నుంచి లెనిన్ వరకు, అంబేద్కర్ నుంచి మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వరకు.. మహామహులెవరికీ సాధ్యంకాని రీతిలో "విరుద్ధాలను సమానాలుగా" ప్రకటించే వీరి "వింత గణితం" నిజంగా ఆశ్చర్యమే! ఆశ్చర్యమే కాదు, వారి అల్పత్వానికీ నిదర్శనం.వీరి రాజకీయ గణిత సూత్రం ప్రకారం.. అగ్గి రాజేసినవాడూ, దాన్ని ఆర్పేవాడూ ఒకటేనట. ఇదే ఈ కొత్త రాజకీయ తర్కం! ఈ తర్కాన్ని ఇంకాస్త సూటిగా చెప్పాలంటే, "ఎల్డీఎఫ్‌కు ఓటేస్తే బీజేపికి వేసినట్టే" అన్న నినాదంగా మార్చేశారు. అంతటితో ఆగకుండా ఈ వింత గణితాన్ని వ్యక్తులకూ విస్త రించి "మోడీకి విజయన్‌కు తేడాలేదు" అనేదాకా చేరుకున్నారు. ఇదివింటే నవ్వొస్తుంది, కానీ విచిత్రంగా ఇదే ఇప్పుడు తీవ్రమైన రాజకీయ వాదనగా వినిపిస్తోంది. ఒకవైపు బీజేపీని మత రాజకీయాల కేంద్రంగా చూపిస్తూ, మరోవైపు ఆ రాజకీయాలకు వ్యతిరేకంగా నిరంతరం నిబద్ధతతో పోరాడుతున్న ఎల్డీఎఫ్‌ను కూడా అదే గాడిన కట్టడం అంటే, వాస్తవానికి అద్దం పట్టడం కాదు, అద్దాన్నే వంకరగా తిప్పడం. ఈ వంకర అద్దంలో చూస్తే నిజం కూడా అబద్ధంలా కనిపిస్తుంది. బహుశా అదే వీరి సరికొత్త రాజకీయ గణితశాస్త్ర పరమార్థం కాబోలు!రాహుల్‌గాంధీ గారైనా, రేవంత్‌రెడ్డి గారైనా చెప్పే ఈ "ఎల్డీఎఫ్ -- బీజేపీ" సమీకరణం, వాస్తవానికి వారి రాజకీయ బలహీనతను దాచుకునే ఒక దిగజారుడు వ్యూహం మాత్రమే. ఎందుకంటే కేరళలో ఎల్డీఎఫ్ నిర్మించిన అభివృద్ధి నమూనాను.. విద్య, వైద్యం, సామాజిక భద్రత, స్థానిక ఆర్థిక వ్యవస్థలలో సాధించిన ప్రగతిని చర్చించడానికి వారు సిద్ధంగా లేరు, చర్చించి గెలవలేరు కూడా. అందుకే ఈ విధమైన వక్రీకరణలకు పాల్పడుతున్నారు. ఈ సూత్రీకరణను నిజంగానే అంగీకరిస్తే, దాని తుదిఫలితం ప్రమాదకరంగా ఉంటుంది. మతతత్వాన్ని ప్రోత్సహించే శక్తి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే శక్తి, ఈ రెండూ ఒకటే అయితే, ఇక రాజకీయ విధానాలకే అర్థం ఉండదు. పోరాటాలకు విలువ ఉండదు. సిద్ధాంతాలకు ప్రాముఖ్యత ఉండదు. అందువల్ల ఇది కేవలం ఒక తప్పుడు పోలిక మాత్రమే కాదు, ఒక చారిత్రక సత్యాన్ని అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ 'మహా మేధావుల' వైఫల్యం. లేదంటే ఆ సత్యాన్నే చెరిపేయాలనే ప్రమాదకర ప్రయత్నం. అంతిమంగా ఇది ఎవరికి లాభం నిస్సందేహంగా బీజేపీకే లాభం.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం పట్టించుకోని పాలకులు - అధికారులు

**నారాయణఖేడ్ : ఏప్రిల్ 4,**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్ద, సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండలాలతో పాటు పరిసర గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలతో నిండిపోయి అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ పేర్కొన్నారు. ఈ రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తూ, ప్రతిసారి "మన నియోజకవర్గానికి చెందిన ఎంపీ" అని చెప్పుకోవడం తప్ప, అభివృద్ధి పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని అన్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో పూర్తిగా శూన్యత నెలకొన్నదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా మోర్గి బ్రిడ్జ్ నిర్మాణం చాలా కాలంగా అసంపూర్ణంగా ఉండటం పట్ల కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇంతకాలం గడిచినా బ్రిడ్జ్ పనులు పూర్తి




కాకపోవడం వెనుక కారణాలేమిటని నిలదీశారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎంపీ, ఎమ్మెల్యే, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, రహదారులను వెంటనే మరమ్మతులు చేపట్టాలని మొహీద్ పటేల్ డిమాండ్ చేశారు.

# మద్నూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

**మద్నూర్: ఏప్రిల్ 04,**



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో రేపు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కంటి, చెవి, ముక్కు ,గొంతు సంబంధిత వ్యాధులకు ఈ క్యాంపులో ప్రత్యేక వైద్యం అందించనున్నారు. ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు మంతవార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి శనివారం విలేకరులకు తెలిపారు. మద్నూరు గ్రామస్థులు ప్రజలు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ క్యాంపులో కంటి సర్జన్ డాక్టర్ సచిన్ విఠల్రావు అలాగే ఎంట్ సర్జన్ డాక్టర్ ప్రియాంక గురుజార్ పాల్గొంటారని తెలిపారు....

# మద్యం షాపులుగా మారుతున్న కిరణ షాపులు.

**సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 4**



సంగారెడ్డి జిల్లా జరాసంగం మండలంలోని కక్కరవాడ గ్రామంలో ప్రజలు చాలి,చాలని సంపాదనతో కుటుంబాలను నడుపిస్తున్న పరిస్థితులలో గ్రామంలోని కొన్ని షాపులలో మద్యం విచ్చలా విడిగా అమ్మడం వల్ల, ప్రజలు సంపాదించిన కొద్ది లో మద్యానికి బానిసై కుటుంబాలను పట్టించుకోకుండా.. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్న,పెద్ద అని తేడా లేకుండా మద్యం సేవించి తమ ఆరోగ్యం తో పాటు సంపద కూడా నశించి పోయినా పర్వాలేదు అనే విదంగా మారడం పరిస్థితులు అనుకూలించని సమయం లో ఆత్మహత్యకి దారితీయునని ఈ విధమైన ధోరణి గ్రామ దురదృష్టం అని,ఇప్పుడైన ఉన్నంతాధికారులు,గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు అన్ని సమష్యలను తన దైనా శైలిలో పరిస్కారం చేసే మండల సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఒక సారి కక్కరవాడ వైపు చూడాలని గ్రామ యువత గౌని నవీన్ కోరుతున్నారు.

# మండల పరిధిలోనీ పాఠశాల ల ప్రధానోపాధ్యులతో సమీక్షా సమావేశం.

**ఓదెల : ఏప్రిల్ 04**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మానవ విద్యా వనరుల కేంద్రం ఓదెల ఎం ఈ ఓ వై . రమేష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం లో ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్, మధ్యాహ్న భోజనం కు సంబంధించిన మొబైల్ యాప్ అప్డేట్స్, సి సి ఈ మార్క్స్ నమోదు, ఎఫ్ ఎల్ ఎన్ ఎండ్ లైన్ టెస్ట్ కు సంబంధించిన ఫలితాలు, ఎస్ ఎ 2 పరీక్షల ప్రశ్న పత్రాల పంపిణీ,ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఎన్రోల్మెంట్,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ల పైన రివ్యూ,పాఠశాలల్లో శానిటేషన్ పైన మరియు ఎస్ ఎస్ సి పరీక్ష నిర్వహణ ల మీద సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎం ఈ ఓ రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. రిటైర్ కాబోతున్న పోత్కపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య కు శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యులు ముఖ్య అతిథులుగా ఓదెల ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ : ఏప్రిల్ 4,**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100, ఎస్. బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# కాగజ్నగర్ స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ రేవతి సునీల్ కుమార్కు నారీ శక్తి అవార్డు 2026.

**కో మరంబీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 04,**

సమాజంలో మహిళల సాధికారతకు కృషి చేస్తున్న కాగజ్నగర్కు చెందిన స్పార్ష్ సోషల్ ఫౌండేషన్లో అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న రేవతి సునీల్ కుమార్ కి జేక్ ఆర్గనైజషన్ అందజేసే ప్రతిష్టాత్మకమైన "నారీ శక్తి అవార్డు 2026" లభించింది. మహిళల అభివృద్ధి, సామాజిక మార్పు, సేవా కార్యక్రమాలలో ఆమె చూపించిన అంకితభావం, నాయకత్వం ఈ అవార్డు సాధనకు ప్రధాన కారణమైంది. ఈ అవార్డు కార్యక్రమంలో వివిధ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను మాత్రమే కాకుండా, వారి సంకల్పం, పట్టుదల, సమాజంపై చూపుతున్న ప్రభావాన్ని గుర్తించి సత్కరించారు. రేవతి సునీల్ కుమార్ స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ



ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, మహిళల సాధికారత, విద్యా అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఎమర్జింగ్ లీడర్స్ నుండి చేంజ్ క్యాటలిస్ట్స్ వరకు, ప్రతి విజయం వెనుక ఉన్న కృషి, నిబద్ధతను ఈ అవార్డులు ప్రతిబింబిస్తున్నాయి. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ముందడుగు వేసే వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ అవార్డులు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా స్పార్ష్ సోషల్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు రేవతి ని అభినందిస్తూ, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ అవార్డు ద్వారా సంస్థకు మరింత గుర్తింపు రావడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు.

# కడప జిల్లాలో పలుచోట్ల దొంగతనాలు చేస్తున్న ముఠాన్ అరెస్టు చేసిన పులివెందుల అర్బన్ పోలీసులు





**పులివెందుల : ఏప్రిల్ 4**

కడప జిల్లాలో పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పులివెందుల అర్బన్ పోలీసులు బస్సులో ప్రయాణికుల నుండి బ్యాగ్ లిఫ్టింగ్, ఇంటి దొంగతనాలు, హాస్పిటల్ లోచోరీలు పాల్పడుతున్న ముఠా..హాస్పిటల్ లో నిద్రిస్తున్న రోగులు, బంధువుల పర్సులు, ఇతర వస్తువుల దొంగిలించిన ముఠా రూ.41.34 లక్షల రూపాయల నగదు, 215 గ్రాముల బంగారు, 554 గ్రాముల వెండి, మొత్తం 80.01 లక్షల రూపాయల విలువైన చోరీ సొత్తు రికవరీనగదు, బంగార ఆభరణాలు స్వాధీనం

మారుతి స్విఫ్ట్ కారు ,స్కూటీ స్వాధీనంకడప జిల్లా తో పాటు నెల్లూరు జిల్లాలో చోరీలకు పాల్పడిన ముఠా..దొంగతనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరిక

# మహిళల భద్రతపై శక్తి టీం విస్తృత అవగాహన కార్యక్రమాలు.

**- శక్తి యాప్, సైబర్ నేరాలు, అత్యవసర సేవలపై ప్రజలకు అవగాహన.**
**- బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్.**

**తిరుపతి :ఏప్రిల్ 04,**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో శనివారం శక్తి టీం పోలీస్ వారు జిల్లాలోని పలు ప్రాంతాలలో విస్తృత అవగాహన కాం ్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా కూడా శాంతి భద్రతల పోలీసు వారు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్, వాణిజ్య సముదాయాలు వంటి ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాలలో మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. శక్తి టీం సిబ్బంది మహిళలకు శక్తి అప్ వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం పొందే విధానాన్ని తెలియజేశారు. అదేవిధంగా, సైబర్ క్రైమ్లు, మహిళలపై జరిగే నేరాలు, గృహ హింస, అనుమానాస్పద వీడియో కాల్స్, తెలియని లింకులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్లైన్ ఫ్రాడ్స్ గురించి జాగ్రత్తలు సూచించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, అలాగే అత్యవసర టోల్ ఫ్రీ నంబర్లు (112 వంటి సేవలు) గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.





# నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ ఐలయ్య యాదవ్.



**ఓదెల : ఏప్రిల్ 04**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కొంగరి సమ్మయ్య తల్లి కీ:శే: కొంగరి గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మకు హాజరై ఫోటోకు పూలదండావేసి నివాళులర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు యాదవ్,జంగం కొమురయ్య, కలకొండ రాజిరెడ్డి,బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి,జంగ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పిప్రి వద్దనిర్వహిస్తున్న,రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ,పిలుపు....

**- కొమరం బీమ్ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోడప శంకర్......**

**ఉమ్మడి ఆదిలాబాద్ :ఏప్రిల్ 04,**




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బజారు హహత్నూర్,మండలం పిప్పిరి గ్రామం వద్ద 2026ఏప్రిల్ 6న నిర్వహించనున్న సీఎం,డిప్యూటీ సీఎం సభను విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి,ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హాజరుకానున్నారని వెల్లడించారు.ఇట్టి సభకు ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా మణులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ పాలనలో భాగస్వాములు కావాలని,ఒక ప్రకటనలో కోడప శంకర్ పేర్కొన్నారు.

# రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ లో భారీగా పాల్గొన్న ప్రజలు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4** గుడ్ ఫ్రైడే ఈస్టర్ శుభ సందర్భంగా 4- 4 -2026 శనివారం, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాలూరు పట్టణంలో రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ పాస్టర్స్ నియోజకవర్గ క్రైస్తవ సహోదరి సహోదరులకు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బి సన్యాసి రావు,దేవానందం , సువార్త రావు, తిమోతి ఉదయ్ ఉదయ్ చంద్ర, రాజ్ కుమార్ పాస్టర్లు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ను తొలగించాలని నిరసన



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4,**
కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)చైర్మన్ బి.ఆర్.నాయుడు ను తొలగించాలని కోరుతూ సాలూరు పట్టణంలో నిరసనలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైసీపీ శ్రేణులతో మరియు భక్తులతో కలిసి నిరసన తెలిపారు.తిరుమల పవిత్రతను కాపాడాలని,భక్తుల విశ్వాసాలను దెబ్బతీయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# "అత్త సొమ్ము అల్లుడు దానం" తీరులో సాలూరు తహసిల్దార్ కార్యాలయం లో ఆస్తి మార్పులు...

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు ఏప్రిల్ 4,**
మానవ సంబంధాలు రోజురోజుకీ మృగ్యమవుతున్నాయి ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్నాయి మానవత్వం, ప్రేమాభిమానాలు నిండిన మనుషుల సంఖ్య రాను రాను తగ్గిపోతుంది. ఎత్తుకు పై ఎత్తులు ఆస్తుల కోసం అడ్డదారులు తొక్కడం అబద్ధాలు ఆడడం ఈ రోజుల్లో చాలా సహజంగా మారిపోయింది. తోడబుట్టిన వారీ మధ్య బంధాలు, అనుబంధాలు మాయమైపోతున్న కలి కాలం ఆస్తులు, ఇల్లు, పొలం, డబ్బు ఉంటే ఒక బాధ ఉండకపోతే మరొక బాధ... సాలూరు టౌన్ కి చెందిన తెర్లాపు పద్మ విషయంలో ఇదిలాంటి సంఘటన చోటు చేసుకుంది. తెర్లాపు పద్మ చిన్నాన్న భార్య తెర్లాపు గౌరీ అత్తవారి ఆస్తిని కన్నవారి నుండి వచ్చిన ప్రాపర్టీ గా లంచం ఇచ్చి డాక్యుమెంట్స్ సృష్టించారు. తెర్లాపు గౌరీ పేరుమీద వన్ బి సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. పంట్ల రాము తరపు నుంచి ఆస్తి వచ్చినట్టు... మేనల్లుడు పంట్ల శ్రీనివాసరావు, మేనకోడలు పంట్ల లావణ్య పేరుమీద మూడు ఎకరాల పొలం రిజిస్ట్రేషన్, 2 అంతస్తుల భవనానికి గిఫ్ట్ డిడ్,కోర్లేషన్ సర్టిఫికేట్




తెచ్చుకున్నారు. అసలు సంగతి ఏంటంటే ఉమ్మడి ఆస్తి అదికూడా సాలూరు బొబ్బిలి కోర్టులో కేసు నడుస్తుంది... కంప్యూటర్ ఆపరేటర్ దిలీప్ వీఆర్వో శ్రీను టి గౌరీ, పంట్ల శ్రీనివాస్ పేరు మీద కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ దిలీప్ ను విధుల నుండి తొలగించినట్టు... వీఆర్వో శ్రీను పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కలెక్టర్ కు తహశీల్దార్ విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలని లేఖ రాసినట్టు ఆ లెటర్ ప్రాఫిట్ అనుమతి ఉన్నట్టు కోర్ట్ ఆర్డర్ తెచ్చుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. చోటా, మోటా నాయకుల వేధింపులు ఎక్కువైనట్టు ప్రభుత్వ ఉద్యోగులు లీనమై ఉండడం వలన రాజీ కొరకు చర్చలు జరపాలని తమను వేధిస్తున్నారని, మంత్రి సంధ్యారాణి జోక్యం ఇందులో లేదని ఆర్టీఐ లైవ్ న్యూస్ కు తెలిపారు.

# డివిజన్ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉప్పరపల్లి విద్యార్థులను అభినందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**-ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థిని మహమ్మద్ అర్ఫిన్...**

**నర్సంపేట: 4 ఏప్రిల్**
నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నర్సంపేట డివిజన్ స్థాయి జాతీయ భాష దినోత్సవ వేడుకల్లో చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.భారతీయ భాషా దినోత్సవం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థి మహమ్మద్ అర్ఫిన్ ప్రథమ బహుమతి పొందిందని, నృత్యంలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు. వీరికి గైడ్ టీచరుగా హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి వ్యవహరించిందన్నారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు




సిఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఏఎంవో యు.సుజన్ తేజ, డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, ఉల్లాస్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగిందన్నారు.హెచ్ఎం జయ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులను మరియు గైడ్ టీచర్ రమాదేవిని అభినందించారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై ఆర్టీ ఐ ఛానల్,, 2026జనవరి 01న న్యూస్ కు,స్పందన....

**- అనుమతులు లేకుండా చారిగాం అక్రమ మైనింగ్**
**- తవ్వాకలపై తూ తూ మంత్రాంగ సర్వే నిర్వహించిన...**
**- మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి సర్వేయ్యేర్లు......**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 04,**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని చారిగాం గ్రామములో అనుమతులు లేకుండా,అక్రమ మట్టి తవ్వాకాలపై,లేండుగురే శ్యాం రావు మీడియా తో మాట్లాడుతూ,కాగజ్ నగర్ పట్టణ సమీపన రెండు, మూడు కిలోమీటర్లదూరంలో గల చారిగాం గ్రామసమీపంలో 20ఎకరాలతో పెద్ద ఎత్తనమట్టి గుట్ట ఉన్నది ,ఇట్టి మట్టిని కొంతమంది నాయకులు, రాజకీయ అండతో, ఒక ప్రజాప్రతినిధి ప్రొద్భాలంతో, 40మీటర్ లోతోతో ఉన్న మట్టినిజేసీబీ తో తవ్వకాలు జరిపి అమ్ముకుంటున్నారు.రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా దాదాపు గత 10సంవత్సరాలనుండిమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.తవ్వకాలు జరిపిన మట్టిని కాగజ్ నగర్ పట్టణ వాసులకు అవసరం ఉన్నవారికి అమ్ముకొని



సొమ్ముచేసుకుంటున్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి మట్టి మాఫియావారు కోట్లు సంపాదించు కుంటున్నారు. ఇట్టి విషయం పై,3సార్లు తహసీల్దార్, 3సార్లు సబ్ కలెక్టర్, 3సార్లు కలెక్టర్ కు,ఒకసారి ఎస్పీ కు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని,జిల్లా ఎస్పీ అధికారి సానుకూలంగా స్పందించారు.మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి, సర్వేయర్లు వచ్చి తూ తూ మంత్రాంగా సర్వే చెసి వెళ్లారని, .ప్రజాదన్నన్నిదోచుకుంటు, ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు జేసీబీ ని పంచనామా చెసి తూ,తూ మంత్రాంగ పెనాల్టీ తీసుకోని మైనింగ్ శాఖ అధికారులు వదిలి వేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మట్టి మాఫియా పై చర్యలు తీసుకోనని యెడల,కాగజ్ నగర్ పట్టణ ప్రాంత, పరిసర ప్రాంతాల వారు ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామనిడిమాండ్ చేశారు. మాఫియా వారు ఇప్పటివరకు వరకుఎంత సంపాదించారో, అంత సొమ్ము ప్రభుత్వ అదాయానికి ఖజానాకుచేరే వరకు విడిచి పెట్టే ప్రశక్తే లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి దురదృష్టకరం.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..!

**గజ్వేల్:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ స్థాపక అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు (ఖజ=) క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటన అత్యంత దురదృష్టకరమైనదని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు మహేష్ బిగాల అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఈ దాడిని మీడియా ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు.ఇటీవల గజ్వేల్ ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతల సమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు గుంపుగా కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి అద్దాలను పగులగొట్టిన ఘటనను ఉపేక్షించరాదని మహేశ్ బిగాల అన్నారు.. పూల కుండీలను చిందరవందర చేయడం.. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం వంటి హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని ఆయన ఖండించారు. బీఆర్ఎస్ అధినేత క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టడం వంటి చర్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయని,ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సభ్యుల తరఫున ఈ ఘటనను ఖండిస్తున్నానని మహేశ్ బిగాల తెలిపారు. రాజకీయ విభేదాలు ఉంటే అవి



చర్చల ద్వారా, చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలిగానీ, హింసాత్మక చర్యల ద్వారా కాదని ఆయన కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని, అలాగే గజ్వేల్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు సూచించారు. కాంగ్రెస్ దాడుల నేపథ్యంల ప్రజల్లో భయాందోళనలు తొలగించాలని ఆయన పోలీసులకు, అధికారులకు విజ్ఞప్తి చేసిన ఆయన ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్



అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.
ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు. ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు. బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ఐటీ యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈులను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు. రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.
ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.
మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స్ ఉన్నాయి

# అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయట!




సౌందర్య పోషణలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో ఆ ప్రయోజనాలు ఏంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం!చర్మం తాజాగా : కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్?లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ని ఒక చుక్క వేసి బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మసాజ్? చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని తెలియజేస్తున్నారు. పసుపు, ఆలివ్ నూనెను కలిపి వాడటం వలన మరింత యాంటీ ఇన్?ఫ్లమేటరీ ప్రభావం ఉంటుందని మొటిమల నుంచి : పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయని పేర్కొంటున్నారు. 'ఆ విషయాలే' క్షణికావేశానికి కారణాలని తెలుసా? - నియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.
ఈ నూనెగా నేరుగా చర్మం లేదా జుట్టుకు రాసుకోనియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు కూడదట. కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలంటున్నారు నిపుణులు. అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.
ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఎండలోకి వెళ్లే వారు తప్పనిసరిగా సన్?స్క్రీన్ రాసుకోవడం మేలని సలహా స్తున్నారు. నిపుణుల సలహా మేరకే : ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదట. అలాగే, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడక పోవచ్చని సూచిస్తున్నారు. చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్



ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది. గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది. శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ. మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు. సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్నం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పొలోమని వెళ్లిపోతారు. ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు. సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారాక గానీ, అసలు బురబురలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!




ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్‌లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.
**ఆఫ్ గ్రిడ్ :** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటున్నారు. చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? - ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే
**ప్యాషన్ :** హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.
**క్వైట్‌కేషన్ :** వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.
**రోడ్ ట్రిప్స్ :** రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లలో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.
**సెట్ జెట్టింగ్ :** సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.
అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.



# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నాడు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.

# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా...

## ● నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్‌ను కూడా మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్‌లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్ నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్ఇండియాకు మ్యాచ్‌లు లేని సమయంలో లండన్‌కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్‌లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ అయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్ చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్‌సైడర్ షో లో విరాట్‌ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్ అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్ కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా' అని రివర్స్‌లో నాగ్స్‌ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్‌లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ మ్యాచ్‌ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన ఒక కమెడియన్. అతని అసలు పేరు డానిష్ సెయిట్ అలియాస్ డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్ స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో అర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్‌లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్ కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది.

# సమీర్ రిజ్వీ విధ్వంసం.. ముంబైని చిత్తుగా ఓడించిన ఢిల్లీ..!



పంతొమ్మిదో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్ సమీర్ రిజ్వీ(90) జోరుతో ఢిల్లీ క్యాపిటల్స్ వరసగా రెండో విజయంతో మురిసింది. సొంత మైదానంలో రిజ్వీ దూకుడు ముందు ముంబై ఇండియన్స్ బౌలర్లు తేలిపోగా.. 163 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ ఉఫ్‌మనిపించింది. ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా ఒత్తిడికి లోనవ్వని రిజ్వీ ఓపెనర్ పథుమ్ నిశాంక(44)తో కలిసి జట్టు విజయానికి బాటలు వేశాడు. ఈ హిట్టర్‌కు డేవిడ్ మిల్లర్(21 నాటౌట్) మెరుపులు తోడవ్వగా.. 18.1 ఓవరల్లోనే మ్యాచ్‌ను ముగించింది ఢిల్లీ. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఛేజింగ్ జట్లు విజయదుంధుబి మోగిస్తున్నాయి. తమ సొంత ఇలాకాఆరుణ్ జైట్లీ స్టేడియంలో పంజా విసిరిన ఢిల్లీ క్యాపిటల్స్ పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను చిత్తుగా ఓడించింది. తొలుత ప్రత్యర్థిని 163కే కట్టడి చేసింది ఢిల్లీ.



# ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో గుజరాత్‌కు చుక్కెదురు.. రాజస్థాన్‌కు రెండో విజయం..!



ఐపీఎల్‌లో ఏకపక్ష మ్యాచ్‌లతో విసిగిపోయిన అభిమానులను ఉత్కంఠ పోరు అలరించింది. భారీ స్కోర్ల పోరులో ఆఖరి ఓవర్ వరకూ ఆధిపత్యం చేతులు మారుతూ వచ్చిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌నే విజయం వరించింది. 211 పరుగుల ఛేదనలో సాయి సుదర్శన్(73) మెరుపులతో గెలుపు దిశగా సాగిన గుజరాత్ టైటాన్స్‌ను లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్(4-41)దెబ్బతీశాడు. చివరి ఓవర్లో ఆ జట్టు గెలవాలంటే 10 చేయల్సి రాగా.. తుషార్ దేశ్‌పాండే అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్థాన్‌ను గెలిపించాడు. యార్కర్లతో గుజరాత్ బ్యాటర్లను నిలువరించిన ఈ కుర్రాడు 4 పరుగులే ఇవ్వడంతో రియాన్ పరాగ్ సేన వరుసగా రెండో విక్టరీ కొట్టింది.ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ రెండో విజయంతో మురిసింది. భారీ స్కోర్‌తో గుజరాత్ టైటాన్స్‌కు సవాల్ విసిరిన రాజస్థాన్ బౌలర్ల విజృంభణతో మ్యాచ్‌ను కాపాడుకుంది. భారీ ఛేదనను దూకుడుగా ఆరంభించిన గుజరాత్ టైటాన్స్.. ఊహించని విధంగా తడబడింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(73), కుష్రగ(18)లు తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించి గెలుపు దిశగా నడిపారు. కానీ, కుష్రగను ఔట్ చేసి బ్రేకివ్వగా.. అర్ధ శతకంత తర్వాత సుదర్శన్ వెనుదిరిగాడు.

# సంజు శాంసన్‌కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు



# ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ



కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉందంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించడమే కాకుండా.. కేవలం 35 బంతుల్లోనే గుజరాత్ టైటాన్స్‌పై గతంలో సెంచరీ బాది, లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి తన బ్యాట్‌తో మ్యాజిక్ చేస్తాడేమో చూడాలి.

# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

## ● ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 10న విడుదలవుతున్న డెకాయిట్

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళ పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

-------------

# రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

**ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్**

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

------------



# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక.. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న "క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఆది సాయికుమార్ కొత్త చిత్రం... 'సైరాభాను'




యంగ్ హీరో ఆది సాయికుమార్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది.

ఇటీవలే 'కె-ర్యాంప్' చిత్రంతో సంచలన విజయం అందుకున్న ప్రముఖ నిర్మాత రాజేష్ దండా తన హాస్య మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఆది సాయికుమార్ సరసన బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు మేఘం, దాని కింద 'ప్రేమ, విశ్వాసం, విధికి సంబంధించిన ఒక సరదా ప్రయాణం' అనే ట్యాగ్‌లైన్‌తో రొమాంటిక్ ఫీల్‌ను కలిగిస్తోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇది ఒక హిందూ-ముస్లిం ప్రేమకథ అని, వినోదభరితంగా సాగుతుందని తెలుస్తోంది. రాజమండ్రి, హైదరాబాద్ నగరాల నేపథ్యంలో కథ నడుస్తుంది. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్ అబ్బవరం, రామ్ అబ్బరాజు, కోన వెంకట్ తదితరులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'శంబాల'తో కెరీర్‌లో మంచి హిట్ అందుకున్న ఆది సాయికుమార్, ప్రస్తుతం కథాబలం ఉన్న కమర్షియల్ చిత్రాలను ఎంచుకుంటున్నారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# డైరెక్టర్లకు రైటర్లకు పని పెట్టిన యాంగ్రీ యంగ్ మెన్!

: ఓడలు బల్లవుతాయి..బల్లు ఓడలవుతాయి అంటారు పెద్దలు. ఇది జీవితంలో సహజం. ఎప్పుడు ఎవరి స్థార్ తిరుగుతుందో..ఎవరి స్థానం ప్రధాన స్థాయికి చేరుకుంటుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. కాలాన్ని బట్టి మార్పులు వస్తుంటాయి. వాటిని అంతే హుందాతో స్వీకరించిన వారు విజయవంతంగా కెరీర్‌లో దూసుకుపోతూ ముందుకు సాగుతుంటారు. ఆ మార్పులు స్వీకరించని వారు అక్కడే ఉండిపోతారు. కాల క్రమేణా తెరమరుగవుతుంటారు. ఇదే విషయాన్ని బాగా ఒంటబట్టించుకున్నట్టున్నాడు యాంగ్రీ యంగ్ మెన్‌గా పేరు తెచ్చుకున్న డా. రాజశేఖర్.యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్..ఒక దశలో పవర్ ఫుల్ కాప్ స్టోరీస్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో. అంకుశం, ఆహుతి, ఆవేశం వంటి పవర్‌ఫుల్ స్టోరీస్‌తో ప్రేక్షకుల్లో పోలీస్ అంటే ఇలా ఉండాలని ఓ ట్రేడ్ మార్క్‌ని సెట చేసి హీరోగా ప్రత్యేకతను చాటుకున్న డా. రాజశేఖర్ ఆ తరువాత ఆ స్థాయిలో ఆకట్టుకోవడంతో తడబడ్డారు. ఏజ్ ఫ్యాక్టర్, మారిన పరిస్థితులు, ప్రేక్షకుల అభిరుచి కారణంగా ఆయన హీరోగా రేసులో వెనకబడ్డారు. ఈ విషయాన్ని చాలా ఆలస్యంగా గ్రహించిన ఆయన కొత్త తరహా పాత్రలతో సెండ్ ఇన్నింగ్స్‌ని స్టార్ట్ చేయాలని చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు.

కానీ ఏదీ వర్కవుట్ కాలేదు. ఒకటి రెండు సినిమాలు అంగీకరించినా వారు రాజశేఖర్ వంటిప్రొటెన్షియల్ ఉన్న స్టార్‌ని ఉపయోగించుకోవడంతో, ఆయన క్యారెక్టర్‌ని పవర్ ఫుల్‌గా డిజైన్ చేయడంలో ఫెయిలయ్యారు. దాంతో రాజశేఖర్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రశ్నార్థకంలో పడింది. కోవిడ్ కారణంగా ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొని చావు దాకా వెళ్లొచ్చిన ఆయనకు ఇప్పటికి సరైన సినిమా దొరికింది అదే -బైకర్-. శర్వానంద్ హీరోగా నటించిన బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో డా. రాజశేఖర్ ఆయన ఇమేజ్‌కి తగ్గ క్యారెక్టర్‌లో నటించి మెప్పించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861